# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం. 25/2023

తేది. 06-10-2023

## బి.ఎస్.ఎన్.ఎల్. ఆవిర్భావ శుభాకాంక్షలు

## బతుకమ్మ, దసరా పండుగల శుభాకాంక్షలతో...

**డియర్ కామ్రేడ్స్,**

తేది. 01-10-2023 నాటికి బి.ఎస్.ఎన్.ఎల్. (పి.ఎస్.యు)గా ఏర్పడి 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి ముందుకు వెళ్తున్నది. కానీ ఈ పోటీ ప్రపంచములో మన అభివృద్ధి సరిపోవుట లేదు. దానికి ప్రధాన కారణము 4జి/ 5జి సేవలు లేక పోవుట అవి సమకూర్చుటలో మన సంస్థ వెనుకవరుసలో యున్నది. దానికి అధికారులు, కార్మికులు బాధ్యులు కారు. అది ప్రభుత్వ విధానము, ఆపరేషనల్ ప్రాఫిట్ లోనికి వస్తున్న రెవెన్యూ పెరుగుట లేదనే సాకుతో 3వ వేజ్ రివిజన్ పై మేనేజిమెంట్ ఇవ్వటానికి సుముకంగా లేక, కుంటి సాకులతో కాలాన్ని మెలికలు పెట్టుట విచారకరము. దాని వల్ల కార్మికులలో నిరుత్సాహము రోజు రోజుకు పెరుగుచున్నది. స్టాగ్నేషన్‌లలోనున్న వారికి తీరని అన్యాయము జరుగుచున్నదని చెప్పినా పెడచెవిన పెడ్తున్నారు.

1. తేది. 25-09-2023, మన ఆల్ ఇండియా యూనియన్ ఆఫీసులో కా॥ చందేశ్వర్ సింగ్ జి.ఎస్., ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్., చైర్మన్ జాయింట్ ఫోరమ్ గారి అధ్యక్షతన సమావేశము జరిగింది. దానికి ఎన్.ఎఫ్.టి.ఇ., బి.ఎస్.ఎన్.ఎల్.ఇ.యు., సన్నాట, బి.ఎస్.ఎన్.ఎల్. ఎం.ఎస్., బి.ఎన్.ఎల్. ఎ.టి.ఎం.ల ప్రతినిధులు హాజరైనారు. ఎఫ్.ఎన్.టి.ఒ., టిప్పు, బి.ఎస్.ఎన్.ఎల్.డి.ఇ.యుల మరియు బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.సి.ల ప్రతినిధులు రాలేదు కానీ జాయింట్ ఫోరమ్ ఏ నిర్ణయము తీసుకున్న కట్టుబడి వుంటామని తెలిపారు. సుమారు 2 1/2గంటలు పాటు 3వ పే రివిజన్/పి.ఆర్.సి.లపైనా సుదీర్ఘంగా చర్చ జరిగింది. కార్మికులలో నున్న అసంతృప్తిని పరిగణలోనికి తీసుకున్నారు. చైర్మన్ / కన్వీనర్ గార్లు 2018 నుండి వేజ్ రివిజన్ పై తీసుకున్న చర్చలు వివరించారు. ముఖ్యంగా వేజ్ కమిటీ చైర్మన్ మరియు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజిమెంట్, ముందు ఒప్పుకున్నా ఫిట్‌మెంట్‌ను తగ్గిస్తామని చెప్పినప్పుడే ప్రతిష్టంబన ఏర్పడింది. అది ఇంకా కొనసాగుతుంది. కావున దానికి ఫుల్ స్టాప్ పెట్టాలంటే అన్ని యూనియన్‌లు / అసోసియేషనులను కలుపుకొని సమ్మెచేయాలనే ఆలోచనకు వచ్చారు. ముందుగా అందరిని సంప్రదించాలని నిర్ణయించారు. కావున కామ్రేడ్, అదైర్య పడువద్దు అందరము పాజిటీవ్ డైరెక్షన్‌లో అలోచించాలని విజ్ఞప్తి మంచి జరుగుతుందనే నమ్మకము యున్నది. స్టాగ్నేషన్‌లు పోతేనే అందరికి న్యాయం జరుగుతుంది. కేంద్ర నాయకత్వాలు తొందరలో భవిష్యత్తు కార్యక్రమము నిర్ణయించాలని కోరుచున్నాము. మన మందరము ఒకటేనని నిరూపిద్దాం. 3వ వేజ్ రివిజన్ /పి.ఆర్.సి. సాధిద్దాము.

2. తేది. 09-09-2023న నిజామాబాద్ జిల్లాకార్యవర్గ సమావేశము కా॥ జి. కేశవరావు గారి అధ్యక్షతన కాన్ఫెరెన్స్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి స॥కా॥ కా॥ చంద్రశేఖర్ ఎ.సి.ఎస్., కా॥ అశోక్ సజా, సర్కిల్ నిర్మాణ కార్యదర్శి, కా॥ గంగాధర్ డి.ఎస్. (పెన్షనర్స్ అసోసియేషన్) మరియు 50 మంది ప్రతినిధులు హాజరైనారు. కా॥ మస్తాన్ వలి జిల్లా కార్యదర్శి గారు జిల్లా నిర్మాణ మరియు స్టాఫ్ సమస్యలు వివరించారు. ముఖ్యంగా ఈ మధ్యలో రెండు